నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
24 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# ప్రజాపీఠంపై.. ఉగ్రనరసింహుడు

**ఐదేళ్లుగా ప్రజల పక్షాన 'ఉగ్ర' పోరాటం - వైకాపా అవినీతి ఆ పార్టీ అభ్యర్థిని ముంచేసింది**

**సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా విధానాలే దద్దాలకు శాపం - ఉగ్రను ఓడించేందుకు పార్లమెంట్ నాయకుడి కుయుక్తులు**

**ఉగ్రకు మద్దతు తెలిపిన ప్రజా, కుల సామాజికవర్గాలు - వైకాపా ఓటమిని ముందే గ్రహించిన అధిష్టానం**

**సామాజిక న్యాయం అంటూ బీసీని బలి చేశారని వైకాపాలో చర్చ**

**గత ఐదేళ్ల అనుభవంతో ఎన్నికల్లో విజ్ఞతతో వ్యవహరించిన కనిగిరి ప్రజలు**

“ వైకాపా అవినీతి ఆ నియోజకవర్గాన్ని కమ్మేసింది.. అవినీతి కారకులకు ట్రాన్స్‌ఫర్ టిక్కెట్ ఇచ్చి బదిలీ చేసినా.. కొత్త వ్యక్తిని పోటీలో దించినా అవినీతి మరకలు వదలలేదు.. జరిగిన ప్రజా వ్యతిరేకతను వైకాపా ఎదర్కొనక తప్పడం లేదు.. గత ఐదేళ్లలో పడిన కష్టాలకు ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు సిద్ధపడటంతో వైకాపా అధిష్టానం ఆడిన రాజకీయ క్రీడలో మరో బీసీ నేత బలికావాల్సి వస్తుంది.. ఇదే సమయంలో అధికారంలో లేకపోయిన ప్రజలకు అండగా ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం.. సేవా, రాజకీయ కార్యక్రమాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేతగా పేరు పొందడంతో తమ ప్రాంతానికి ఇతనే నాయకుడిగా ఉండాలని ప్రజలు భావించిన తరుణంలో కనిగిరి ప్రజాపీఠంపై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన జెండాను ఎగుర వేయనున్నారు. ”



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఒంగోలు పార్లమెంట్ పరిధిలో తెలుగు దేశం పార్టీ విజయకేతనం ఎగురవేసే తొలి స్థానంగా కనిగిరి నియోజకవర్గం నిలుస్తుందని ప్రజలు అంటున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉన్నప్పటికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రజలతో మమేకం కావడం, నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండటం, సేవా కార్యక్రమాలు, వైద్యశిబిరాల ఏర్పాటు వంటి వాటితో మరింతగా దగ్గరయ్యారు. అధికారంలో లేకున్నా గత ఐదేళ్ల నుంచి కనిగిరి ప్రజలకు అండగా నిలవడంతో ఉగ్ర నాయకత్వానికి ఈ ఎన్నికల్లో జై కొట్టేందుకు ప్రజలు సిద్ధమైనట్లు తెలుస్తుంది. దీనికి తోడు వైకాపా స్వయం కృతాపరాధం ఆ పార్టీని వెంటాడింది. కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బుర్రా మధు సూధన్‌రావుపై అవినీతి ఆరోపణలు రావడంతోపాటు సొంతపార్టీ వర్గీయులు అతని నాయకత్వాన్ని అంగీకరించకపోవడంతో వైకాపాకు కొత్త అభ్యర్థిని ఎన్నికల బరిలో దించక తప్పలేదు.

**సామాజిక న్యాయమంటూ బీసీని బలి చేశారా?**



కనిగిరి నియోజక వర్గంలో గత కొన్ని నెలలుగా టిడిపి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి గ్రాఫ్ గణనీయంగా పెరిగింది. తెలుగు దేశం పార్టీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తుందని ప్రచారం ఊపం దుకుంది. ఇదే సమయంలో ఉగ్రను ఎదుర్కొనేందుకు వైకాపాకు అనేక ఎత్తులు వేసినా పెద్దగా ఫలించలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రాకు టిక్కెట్ ఇవ్వవద్దని సొంత పార్టీ వర్గీయులే వైకాపా పెద్దల వద్ద పంచాయితీ పెట్టారు. ఐప్యాక్ టీం కూడా వైకాపాకు ఎదురుగాలి వీస్తుందని సర్వేలు ఇవ్వడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేను మరోసారి పోటీలో ఉంచితే ఓటమి తప్పదని భావించిన వైకాపా అధిష్టానం ట్రాన్స్‌ఫర్ నాటకానికి తెరలేపింది. ఇదే సమయంలో కనిగిరిలో పోటీ చేసి టిడిపి అభ్యర్థి ఉగ్రను రాజకీయంగా ఎదుర్కొనేందుకు సరైన అభ్యర్థి లభించకపోవడంతో వేచిచూసే ధోరణిని వైకాపా అవలంభించింది. కానీ కొందరు ముందుకు వచ్చిన వారు మండలస్థాయి నాయకులే కావడంతో వైకాపా పరిస్థితి రోజురోజుకు ప్రతికూలతగా మారింది. ఇదే సమయంలో కనీసం నియోజవకర్గం స్థాయిలో ఎలాంటి సంబంధాలు లేని దద్దాల నారాయణను తమ మిగతా 3లో

# ఓట్ల లెక్కింపునకు చర్యలు చేపట్టాలి

**అవసరమైన టేబుల్స్, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీ.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. స్ట్రాంగ్ రూములకు కల్పించిన భద్రత, ఓట్ల లెక్కింపు రోజున భద్రత సిబ్బంది మోహరింపు, లెక్కింపు నకు అవసరమైన టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కోసం తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ దినేష్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. జిల్లాలోని పరిస్థితిని ఈ సందర్భంగా సీఈఓకు వివరించారు. జిల్లాలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా ఒంగోలు లోక్ సభ నియోజకవర్గ ఓట్ల లెక్కింపునకు కూడా ప్రతి సెగ్మెంట్‌కు 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఒంగోలు నియోజకవర్గానికి 7 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలకు ఐదు చొప్పున టేబుల్స్ వేస్తున్నామని చెప్పారు. లోక్ సభ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ఒకే హాలులో 40 టేబుల్స్ వేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఫలితాలను



ఎప్పటికప్పుడు ఎన్కోర్ వెబ్ అప్లికేషన్‌లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈనెల 22వ తేదీన రాండమైజేషన్ నిర్వహించామని, జూన్ మూడో తేదీన రెండో విడత రాండమైజేషన్ నిర్వహిస్తామని, కౌంటింగ్ రోజైన నాలుగో తేదీన మూడో విడత రాండమైజేషన్ నిర్వహించి వారు విధులు నిర్వహించే గదులను కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు అదనంగా కేటాయించిన అబ్జర్వర్లతో ఈ మొత్తం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సమన్వయం చేసుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



5 లో...

# ప్రజా సేవకు తొలి ప్రాధాన్యత

**నారాయణ స్వామి కల్యాణోత్సవంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



8 లో...

## కౌంటింగ్ ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు

వివరాలు 8లో

## తొలి సామాజిక విప్లవకారుడు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మానవులలో కుల ఆధిపత్యాన్ని గౌతమ బుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించాడు. మానవులందరూ సమానులేనని ఆయన నిర్ద్వందంగా ప్రకటించారు. సమాజంలోని మూఢ ఆచారాలు ,అంధ విశ్వాసాలపై గళమెత్తాడు. పీడిత జనుల విముక్తిని ఆయన కాంక్షించారు. ఆ విధంగా బుద్ధుడు తొలి సామాజిక విప్లవకారుడు. ప్రజల భాషయిన పాళీ భాషను ప్రచారమాధ్యమంగా ఎన్నుకున్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటివి భావనలకు తొలిసారిగా ఆయన ప్రాణం పోశారు. హేతువాద దృష్టితో సమాజంలోని సంక్షోభాన్ని ఆయన పరిష్కరించారు. కుల అసమానతలను వ్యతిరేకించి, సంక్షేమ రాజ్యానికి బాటలు వేశారు. బుద్ధ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీదేవి, ఎన్నికల డిటి శ్రీనివాసులు, ఆర్ ఐ ఎల్లమంద, సిబ్బంది మణికంత,సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్రవర్మరాజు పుట్టినరోజు వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు ,మహిళా నాయకులు నరేంద్ర వర్మరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నక్కల వెంకట స్వామి ,పిట్ల వసంత రెడ్డి ,పేరలి దనుంజయ్,పులుగు సముద్రాలరెడ్డి ,షేక్ బాజి ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,సయ్యద్ రఫి ,గఫూర్ ,చిలకల సురేంద్ర ,బొద్దుకురి విజయ,ఇనగంటి సునీత,కంకిపాటి సుగుణమ్మ , జాన్సీ ,పిట్ల ఊర్లమ్మ,అంగిరేకుల ఏడుకొండలు, ముదునూరి రామరాజు,ప్రతాపరాజు,సురేష్ పాల్గొన్నారు.

## ఈవిఎం ను ధ్వంసం చేసిన మాచర్ల ఎమ్మెల్యే ను అరెస్టు చేయాలి: వేల్పూరి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఎన్నికల సందర్భంగా మాచర్ల వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థి గా ఉన్న,ప్రస్తుత ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 202 పోలింగ్ కేంద్రం లో ఈ వి ఎంను ధ్వంసం చేసినందుకు వెంటనే అరెస్టు చేయాలని ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా,డిజిపి హరీష్ కుమార్ గుప్తా కు సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ పరిధి లో 7 చోట్ల ఈ వి ఎం లను వైసిపి గుండాలు ధ్వంసం చేశారని శ్రీనివాస రావు పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలన అంతా నేరాలు, ఘోరాలు,కబ్జాలతో 5 సంవత్సరాలు పూర్తి అయ్యిందని,పోలీసు అధికారులు కొందరు వైసిపి కార్యకర్తల లాగా పని చేసారని,ఎన్నికల హింసలో పాల్గొన్న 5000 మంది వైసిపి రౌడీల పైన 307 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేయాలని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు.ఒక క్రిమినల్ సీఎం గా ఉంటే,రాష్ట్రం 100 సంవత్సరలకు కూడా అభివృద్ధి చెందదని,రాష్ట్రానికి పెట్టుబడులు రావని శ్రీనివాస రావు తెలిపారు.ఎన్నికల సంఘం యుద్ధ ప్రాతిపదికగా నేరస్తులను అరెస్ట్ చేసి, వారికి సహకరించిన పోలీస్ అధికారులను పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించి,రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని శ్రీనివాస రావు పేర్కొన్నారు.ప్రస్తుతం ఎన్ని కల సంఘమే ఆంధ్రప్రదేశ్ కు శ్రీరామరక్ష అని శ్రీనివా సరావు తెలిపారు.

# పేరం గరుడాచలం నాయుడు ఉద్దేశాన్ని అమలు చేస్తా: కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ నడిబొడ్డులో ఉన్న తూర్పు సత్రం స్థలంలో ఐఓసీ ఒప్పందం చేసుకున్న అగ్రిమెంటు పై నిలుపుదలకు కీర్తిశేషులు పేరం గరుడాచలం నాయుడు ఉద్దేశానికి అనుకూలంగా తీర్పు వచ్చేలా న్యాయపోరాటం చేస్తానన్నారు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి.బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెం బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి నివాసంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేరం గరుడాచలం నాయుడు బాపట్ల ప్రజలకు, దారిన వెళ్లే బాటసారులకు, విద్యార్థులకు, బహుజనుల అవసరాలకు ఉపయోగపడేలా యావదాస్తిని దానం చేసిన ఉద్దేశాన్ని అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఒకరిద్దరి ప్రయోజనాలు కలిగే విధంగా స్థలాలు లీజుకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తామని తూర్పు సత్రం స్థలంలో బాపట్ల అభివృద్ధి కొరకు రోడ్డు కాంట్రాక్టర్ కు స్థలం తక్కువ సమయానికే లీజు కి ఇవ్వటం జరిగిందని ఆ సమయంలోనే రోడ్లు నిర్మాణం పూర్తయిందని అన్నారు. అపర కర్మలకు ఉపయోగపడేలా కోటి 20 లక్షలు లతో నూతన భవనాన్ని నిర్మించుటకు టెండర్ వేశామని కోడ్ అమల్లో ఉన్నందున నిర్మాణ పనులు ప్రారంభించలేదని కోడ్ పూర్తయిన అనంతరం ప్రారంభిస్తామని తెలిపారు. మిగిలిన స్థలాన్ని మినీ స్టేడియం గానూ లేకుంటే సుందరమైన పార్కు గాను నిర్మాణాలు పూర్తిచేసి దాత ఇచ్చిన ఉద్దేశాన్ని ఎక్కువ మందికి ఉపయోగపడేలా తయారు చేయాలన్నదే నా లక్ష్యం ఆ క్రమంలోనే జరుగుతుందని. నూతన భవనం నుండి వచ్చే ఆదాయాన్ని విద్యార్థుల స్కాలర్ షిప్ లు అమలు చేసే విధంగా, టు ప్రజలకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తులో తీర్చిదిద్దే విధంగా నా లక్ష్యం కొనసాగుతుందని అందరి సహకారంతో ఆ ప్రదేశంలో వాలీబాల్, కబాడీ జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విధంగా క్రీడాకారులను తయారు చేస్తానని ఆ స్థాయి సౌకర్యాలు కల్పిస్తానని స్విమ్మింగ్ పూల్ నిర్మించి ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తామని ప్రజలందరి ఆమోదంతో అభివృద్ధి చేస్తానని వేరే కార్యక్రమాలకి ఉపయోగించడనికి నిరాకరిస్తానని మీ ద్వారా తెలియజేస్తున్నానన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవారి దివ్య రథోత్సవము



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీమతి సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భవనారాయణ స్వామి వారి 1431వ సంవత్సరసాలకట్ల నవాహినిక బ్రహ్మోత్సవములు 8వ రోజున (గురువారము) శ్రీవారి కళ్యాణం ఉదయం 4 గంటలకు ప్రారంభమై 7 గంటల వరకు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. రాజ్యలక్ష్మి తాయారు పుట్టింటి వారైనా కొండపాటూరు గ్రామ వాస్తవ్యులు అప్పారావు సీతామహాలక్ష్మి, అప్పాజీ సరోజ దంపతులు పుట్టింటి మర్యాదగా తలంబ్రాలు, మెట్టెలు, మంగళ సూత్రాలు అమ్మవారికి సమర్పించి కన్యాదానము చేశారు. శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు గ్రామస్తులు 18 మంది ఉభయ దాతలుగా కూర్చుని స్వామివారికి కన్యాదాన కార్యక్రమం నిర్వహించారు. కల్యాణాంత్రము స్వామివారి గరుడసేవ జరిగినది. సాయంత్రం నాలుగు గంటలకు రథాంగ హెూమము, వాసు హెూమములు తర్వాత స్వామివారు దేవేరులతో కలిసి రథోత్సవముతో భక్తులకు దర్శనమిచ్చారు. అశేష భక్తులు స్వామివారిని దర్శించుకుని, స్వామివారి అనుగ్రహము పొందినారు. ఈ కార్యక్రమంలో విజయ సారథి, వీరరాఘవ స్వామి, సమీర్ కుమార్, ఈవో దీవి.వెంకటేశ్వర్లు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడి బాట దిశగా దివ్యాంగులైన చిన్నారుల సర్వే



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష వారి ఆదేశానుసారం భట్టిప్రోలు మండల పరిధిలో గల దివ్యాంగులైన చిన్నారులు(0 నుంచి 18 సంవత్సరాలు)సర్వే 1 మే 20 24 నుండి 9 జూన్ 2024 వరకు జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి -2 నీలం దేవరాజు తన పరిరక్షణలో భాగంగా గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేనందు ఐ యి డి ఉపాధ్యాయులు డి మేరీ ఇవాంజిలింగ్,క్ రత్నాకర్ ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తూ దివ్యంగులయిన చిన్నారులను ఇప్పటి వరకు13 మందిని నూతనంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం బడిబాట దిశగా దివ్యాంగులను చిన్నారులను కూడా మండల స్థాయిలోని వివిధ పాఠశాల చేర్పించేందుకు ఉద్దేశించినదని,సాధారణ పిల్లలతో పాటు స్పెషల్ చిల్డ్రన్ కూడా విద్యకు దగ్గరగా ఉండేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ ప్రక్రియ మొత్తం సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత విద్య విభాగానికి చెందిందని తెలిపారు.ఈ సర్వేకు ప్రతి ఒక్కరి సహకారం తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో అవసరం అని దివ్యంగులయినా చిన్నారుల అభివృద్ధికి తోడ్పటఉతోందని ఆయన తెలిపారు.

## వీరాంజనేయ స్వామికి వైశాఖ పూర్ణిమ విశేషపూజ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండలంలోని జంపని గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహి స్తున్న వార్షిక హను మాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం వైశా ఖ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు జరిపారు.నాదెండ్ల సురేష్ బాబు దంప తులు ఉద యం స్వామివారికి పంచామృతా లతో అభిషేకం జరిపించారు. సాయంత్రం స్వామి వారిని పట్టు వస్త్రాలు పుష్పమాలికలతో విశేషంగా అలంకరించారు. సహస్ర అష్టోత్తర శతనామ పూజ అనంతరం పల్లకి ఉత్స వం జరిపారు.భక్త సమాజాల వారు లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ,హనుమాన్ చాలీసా పారాయణ చేసి పలు భజన కీర్తనలు ఆలపించారు.సనిశెట్టి సురేంద్ర దంపతులు ప్రసాద వినియోగం గావించారు.వైశాఖ పూర్ణిమ విశిష్టతపై అర్చకులు శ్రీనివాసమూర్తి ధార్మిక ఉపన్యాసం చేశారు.

## ప్రత్యేక బలగాలు, అగ్నిమాపక సిబ్బందితో మాక్ డ్రిల్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైయస్సార్ సర్కిల్‌లో గురువారం ఏఎస్పి అశోక్ బాబు ఆధ్వర్యంలో ప్రేత్యేక బలగాలు, అగ్నిమాపక సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రస్తుతం ఎన్నికల ఫలితాల ముందు, తరువాత అల్లర్లు సృష్టించినా హింసకు పాల్పడితే లాఠీ ఛార్జ్, పొగ బాంబులు, రబ్బరు బుల్లెట్లు, కాల్పులు ఉంటాయని మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. ఎవరైనా ఎన్నికల ఫలితాల ముందు కానీ, తరువాత కానీ హింసాత్మక ఘటన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భక్తులకు అన్నవితరణ చేసిన అన్నం సతీష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి 1431వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా తెదేపా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఆయన చేతుల మీదగా ప్రారంభించి భక్తులకు అన్న వితరణ చేశారు.

## ఘనంగా భద్రకాళి అమ్మవారి వార్షిక వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ 14 వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రుద్రాభిషేకం ,మహా కుం భాభిషేకం సాయంత్రం కాళికమ్మ వీర భద్ర స్వాముల గ్రామోత్సవం.ఈ కార్య క్రమంలో కుంచాల సాంబిరెడ్డి,కొక్కిలి గడ్డ రామరాజు ,కట్టా సుజాత,దుర్గాప్ర సాద్, నాగ వర్ధన్ రెడ్డి, యాసిన్‌లు పాల్గొన్నారు.

## పేరలిలో నరేంద్రవర్మ పుట్టినరోజు వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలిలో టీడీపీ నాయకులు డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నరేంద్రవర్మరాజుకు నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాపీఠంపై.. ఉగ్రనరసింహుడు

**మొదటి పేజీ తరువాయి** పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిపేందుకు వైకాపా అధిష్టానం గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది. అప్పటికే కనిగిరిలో వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు, వైకాపా వలన ప్రజలు ఎదర్కొంటున్న కష్టాలను ఐప్యాక్ ద్వారా సర్వే చేయించుకున్న అధిష్టానం కనిగిరిలో ఓటమి తప్పదనే భావనకు వచ్చింది. బీసీలకు పెద్దపీట అనే నినాదంతో బీసీకి అవకాశం ఇస్తే స్వామి కార్యం.. స్వకార్యం పూర్తవుతుందని ఓడిన బీసీకి సీటు ఇచ్చాం కదా అని ప్రచారం చేసుకోవచ్చనే కోణంలో నారాయణను ఓ రకంగా రాజకీయ ఊబిలోకి నెట్టేసి బీసీకి అన్యాయం చేశారని ప్రజల్లో చర్చ జరుగుతుంది. ఒకరు చేసిన అవినీతి వలన మరొకరిని వైకాపా అధిష్టానం బలిచేసిందనే అభిప్రాయం వైకాపా వర్గీయులలో తీవ్ర చర్చకు దారితీసింది.

**కుయుక్తులు పారలేదా!**

టిడిపి అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని రాజకీయంగా దెబ్బతీసేందుకు వైకాపా పెద్దలతోపాటు, పార్లమెంట్‌కు చెందిన ఓ ముఖ్య నాయకుడు చేసిన ఎత్తులు సాగలేదని స్థానికులు అంటున్నారు. ఉగ్ర రాజకీయ దూకుడును అడ్డుకునేందుకు సదరు నాయకుడు నోట్ల కట్టలను కుమ్మరించేందుకు సిద్ధమైనా కనిగిరి ప్రజలు విజ్ఞతతో వ్యవరించారనే ప్రచారం ఉంది. వైకాపా అభ్యర్థిగా ఉన్న నారాయణ సామాన్యుడు కావడంతో అప్పటివరకు వైకాపాలో కొనసాగిన వారు సైతం ఉగ్రకు మద్దతు తెలిపారు. విద్యావంతులు, ఉద్యోగులు, యువకులు ఉగ్ర వైపు వెళుతుండటంతో ఉగ్ర సొంత మండలంలో కుంపటి పెట్టేందుకు యత్నించినా అక్కడ ఉగ్ర తన ఆధిక్యతను చాటుకున్నారని రాజకీయ అనుభవం కలిగిన వారు అంటున్నారు. గత ఐదేళ్ల నుంచి నిత్యం ప్రజలకు ఉగ్ర అందు బాటులో ఉండటం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వైకాపా అవినీతి ఉగ్రను విజయం వైపు నడిపిస్తుందని అధికుల వాదన.

# మాజీ జడ్పీటీసి భూతలపల్లి ఈశ్వరమ్మ మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాతూరు కు చెందిన మాజీ జడ్పీటీసి సభ్యురాలు భూతలపల్లి ఈశ్వరమ్మ (70) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈశ్వరమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు దేవకీ సుబ్రహ్మణ్యం, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సయ్యద్ యాసిన్ లు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలియజేశారు. జడ్పీటీసి సభ్యురాలుగా ప్రజాసేవ తోపాటు పాతూరు శ్రీ అంకాళమ్మ దేవస్థానం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. భూతలపల్లి ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# కౌంటింగ్ రోజున ప్రశాంత వాతావరణాన్ని కలిగి ఉండాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా మండలంలోని కృష్ణాపురం గ్రామంలో తహశీల్దార్ ఏ.వి.పి చంద్రా రెడ్డి, ఎస్ఐ ఎ.బాజిరెడ్డి గురువారం సంయుక్త పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ అనంతరం ఉన్నా ప్రశాంత వాతావరణాన్నే కౌంటింగ్ సమయంలో కూడా ఉండాలని రాజకీయ నాయకులకు, ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దాదిరెడ్డిపల్లిలో నేడు సీతారాముల కళ్యాణం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో నేడు సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. స్వామివారి దేవస్థానంలో నేడు కళ్యాణం 25న వనభోజనాలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కౌంటింగ్ రోజు గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఉపేక్షించం:ఎస్ఐ





పొదిలి, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాఛ్ఞని సంఘటన జరిగినా ఉపేక్షించేది లేదని ఎస్ఐ జి.కోటయ్య హెచ్చరించారు. గురువారం మాదిరెడ్డిపాలెం పాలెం ఎస్సీ కాలనీ గ్రామాల్లో ఆయన సందర్శించి ప్రజలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.జనరల్ ఎలక్షన్స్ ప్రక్రియ జరిగిన అనంతరం కౌంటింగ్ ముందు గ్రామాలలో ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉందేమో అని నిశితంగా పరిశీలించారు. కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ముందుగా పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు.

# ప్రభుత్వ బధిరుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: 2024-25లో ప్రభుత్వ బధిరుల(చెవిటి-మూగ) ఆశ్రమ పాఠశాల, భాగ్యనగర్ 4వ లైను, 11వ అడ్డరోడ్ (డిఆర్‌డిఎ వెలుగు కాంప్లెక్సు నందు) ఒంగోలు నగరంలో ప్రభుత్వముచే ఆధునిక వసతులచే నిర్మించబడినది. పాఠశాలలో బాల, బాలికల ప్రవేశము కొరకు, వినికిడి లోపము ఉన్నట్లు సదరం సర్టిఫికేటు, పాఠశాల బదిలీ సర్టిఫికేటుతో బాటు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు పాస్ పుస్తకం మొదటి పేజీ జిరాక్సు కాఫీతో పాఠశాల యందు సంప్రదించగలరు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు ఆరంభమైనది. బాల, బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి గలదు. ఆంధ్రప్రదేశ్ రాష్ర్టంలోని అన్ని జిల్లాలవారు పాఠశాలలో చేరుటకు అర్హులు. 1వ తరగతిలో చేరుటకు 6 నుండి 8సం.ల వయస్సు ఉండాలి. బదిలీ సర్టిఫికేటు (టి.సి)పై అన్ని తరగతులలో ప్రవేశం కలదు. ఉచిత విద్య, హాస్టలు-భోజన వసతితో పాటు ప్రభుత్వముకల్పించే అన్ని రకాలనదుపాయాలు ఉచితంగాకల్పించబడును. సుశిక్షితులైన ఉపాధ్యాయుల విద్యాబోధన, చదువు నేర్పబడును, మరియు కంప్యూటర్ విద్యనేర్పబడును ఈ సువర్ణ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానముతో అవకాశాన్ని బధిరవిద్యార్థులు తేది. 11-06-2024లో పుసద్వినియోగం చేసుకోవలసినదిగా ప్రిన్సిపాల్ తెలియ జేస్తున్నారు.

వివరముల కొరకు ఈ ఫోన్ నెంబరులను 9000872305, 9441943071 సంప్రదించాలని ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ టి.వెంకటేశ్వర్లు కోరారు.

# అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌పై అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న మన్నేటి కోట, ఆత్మకూరు, ఉలవపాడు, కరేడు గ్రామాల్లో జరుగుతున్న అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రియంవద గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈటీకా వేయడం జరుగుతుందని, 16 ఏళ్లతోపాటు, దీర్ఘకాలిక వ్యాధులు కలిగి న 60 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఈ టీకా వేయించు కోవాలని ప్రజలకు వివరించారు. ఈ టీకా గురించి ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పి, ఆశ వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. ప్రతి గురువారం అన్ని సచివాలయాల్లో ఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. అనంతరం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారిణి డాక్టర్ రమ్యజ్యోతి, ఎంపీహెచ్‌ఈఓ లక్ష్మీనారాయణ, అల్తాఫ్ పాల్గొన్నారు.

# రెండు కార్లు ఢీ: మహిళ మృతి





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చీరాల వేటపాలెం బైపాస్ రోడ్‌లో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, కారులో ఉన్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. చీరాల నుండి వస్తున్న కారు ఒంగోలు నుండి వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై జి.సురేష్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. కార్ల తలుపులు పగలగొట్టి క్షతగాత్రులను బయటికి తీశారు. వారిని అంబులెన్స్‌లో చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 132/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నేపథ్యంలో పామూరు, సి.ఎస్. పురం మండలంలోని అన్ని గ్రామాలకు నేడు ఉదయం 10గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని132 కెవి ఏఈఈ బి.నరసయ్య తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## NAME CHANGE

I, ALLAPARTI SRINIVASA RAO S/o. Allaparthi Satyanarayana, R/o. 5-23A, Dammanavari palem, Near Renuka Ankamma Thalli Temple, Karlapalem, Yazali, Bapatla District, Andhra Pradesh. Changed my name from ALLAPARTI SRINIVASA RAO to ALLAPARTHI SRINIVASA RAO. Hence forth I am being called as ALLAPARTHI SRINI VASA RAO S/o. Allaparthi Satyanarayana for all purposes.

## NAME CHANGE

I, TIRUMALARAJU V SAILAJA (Old Name) W/o. late MANTHENA HARI CHANDRA RAJU, resident of Karlapalem Village & Mandal, Bapatla District, Andhra Pradesh. Changed my name from TIRUMALARAJU V SAILAJA (Old Name) to MANTHENA SAILAJA (New Name). Hence forth I will be called as MANTHENA SAILAJA (New Name) for all purposes.

## NAME CHANGE

I, CHUNDURI RAMBABU S/o. Siva Prasad residing at 3-5, Returu Village, Kakumanu Mandal, Guntur District, Andhra Pradesh, India. Changed my name from CHUNDURI RAMBABU (Old Name) to CHUNDURU RAMBABU (New Name). henceforth I will be called as CHUNDURU RAMBABU (New Name) for all purposes.

# యువత ఘర్షణలకు దూరంగా వుండాలి : జిల్లా ఎస్పీ







బాపట్ల, మేజర్‌న్యూస్ : యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఘర్షణలకు దూరంగా వుండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మే 23 న గురువారం జిల్లాలోని చీరాల 1 టౌన్, చీరాల 2 టౌన్, అద్దంకి, నగరం పోలీస్ స్టేషన్ ల పరిధిలలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డన్ , సెర్చ్ నిర్వహించారు. అక్రమంగా దాచివుం చిన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, బాణాసంచా, పెట్రోలు, డీజిల్, మాదక ద్రవ్యాలు, పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైన పత్రాలు లేని అనుమానిత వాహనాలను సీజ్ చేసే లక్ష్యంతో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బలగాలతో చీరాల నియోజకవర్గంలోని చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైకుంఠపురం, చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రసాద్ నగర్, అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో కొటికలపూడి గ్రామం, రేపల్లె నియోజకవర్గంలోని నగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చినమట్లపూడి గ్రామలలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 4 న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సమయంలో, తదనంతరం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతలను పరిరక్షించే ఉద్దేశంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేసి, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కౌంటింగ్ వరకు నిరంతరం అనుమానిత ప్రాంతాలలో కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహిస్తామన్నారు. జిల్లాలలో ఎక్కడా కూడా జూన్ 6 వరకు బాణాసంచా విక్రయించరాదని, పెట్రోల్ బంక్ సిబ్బంది/యజమానులు విడిగా బాటిల్స్ లోగాని, క్యాన్ లలో గాని పెట్రోల్, డీజిల్ లను నింపరాదని తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల యొక్క తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. తద్వారా ఘర్షణలకు పాల్పడిన యువతకు ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను పొందలేరని తెలిపారు. కనుక యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఘర్షణలకు దూరంగా ఉండాలని, ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని, ఎవరైనా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడుతున్న వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు గాని, డయల్ 100/112 నెం బర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించే సమయంలో ఎక్కడైనా బాణాసంచా లేదా బాటిల్లలో, క్యాన్ లలో పెట్రోల్, డీజిల్ నింపి ఉంటే వాటిని సీజ్ చేయాలని, వాటిని ఎవరు విక్రయించారు అనే విష యాన్ని, తెలుసుకొని వారిపై కూడా కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## ఓట్ల లెక్కింపుకు సమగ్ర ప్రణాళికతో వెళ్తున్నాం: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఓట్ల లెక్కింపుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఆ కేంద్రంలో నిబంధనల మేరకు టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్స్ ఏర్పాటుపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూముల భద్రత, సి సి కెమెరాలు నిఘా ఉండాలన్నారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీతో చిత్రీకరించాలని ఆయన సూచించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఓట్ల లెక్కింపు సిబ్బంది నియామకం, బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈసిఐ మార్గదర్శకాల మేరకు జిల్లాలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆయనకు వివరించారు. బాపట్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని, అదే మాదిరిగా ఓట్ల లెక్కింపునకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామంటూ జిల్లా కలెక్టర్ నివేదించారు.వీక్షణ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రీ ఫౌండేషన్ ప్రపంచ తాబేలు దినోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రపంచ తాబేళ్ల దినోత్సవంను పురస్కరించుకొని ట్రీ ఫౌండేషన్, ఐటీసీ బంగారు భవిష్యత్ ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి సుబ్బయ్య పాలెం సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్.భీమయ్య మాట్లాడుతూ తాబేళ్లు అంతరించే జాతుల్లో ఒకటని తాబేళ్ల సంరక్షణ అటవీ శాఖ ట్రీ ఫౌండేషన్ సాంకేతికతో 2017 నుండి సంరక్షణ చేస్తున్నామని ఈ సంవత్సర ట్రీ ఫౌండేషన్, ఐటీసి బంగారు భవిష్యత్ ద్వారా జిల్లాలో 6 సంరక్షణా కేంద్రాలు నుండి 11000 పిల్లలను సురక్షితంగా సముద్రంలోనికి వదలడం జరిగిందనీ సముద్రపు తాబేలు మాత్యకారుల జీవనోపాధికి పరోక్షంగా సహాయ పడుతుందని సముద్రంలో నీటి పై ఉన్న నాచు సముద్రంలో ఉన్న సకల జీవ రాశులకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని ఆ నాచు సముద్రపు తాబేలు ఆహారంగా తీసుకోవడం ద్వారా సకల జల జీవరాశులకు ఆక్సిజన్ అంది సముద్ర గర్భంలో ఉన్న మత్యసంపద పెరిగి మత్యకారుల జీవనోపాధికి దోహద పడుతుందని వాటి మనుగడకు భంగం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తీర ప్రాంతంలో తాబేలు కనిపిస్తే సముద్ర తాబేళ్ల సంరక్షకులకు తెలియ పరచాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం పొట్టి సుబ్బయ్య పాలెం యువతకు ఆటలు ప్రోత్సహించేందుకు వాలీబాల్, నెట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ కొల్లిపాక సురేష్, జంగం విశాల ప్రోగ్రాం ఆఫీసర్లు, ట్రీ ఫౌండేషన్ ఐటీసీ కోఆర్డినేటర్ సూరజ్ ప్రధాన్ సమన్వయ కర్త శవనం చంద్ర రెడ్డి, సముద్ర తాబేళ్ల సంరక్షకులు పాల్గొన్నారు.

## నజీర్ హుస్సేన్‌కి డాక్టరేట్ ప్రదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన నజీర్ హుస్సేన్ అల్లూరు (గిద్దలూరు టౌన్) పీహెడీ డాక్టరేట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ టాపిక్ ఎమోషనల్ కాంపిటెన్స్ టీచర్ సెల్ఫ్ ఎఫికెసీ ఇన్ రిలేషన్ టు ద వెల్బీయింగ్ ఆఫ్ ప్రీ సర్వీస్ టీచర్స్ గైడ్ ఎం.ఎస్తేర్ సునీల్(ప్రిన్సిపాల్), ఏఎల్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ (గుంటూరు)లు పాల్గొన్నారు.

## 8వ రోజు గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం 8వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు జరిగిన కార్యక్రమంలో నందు 90 మంది పిల్లలు హాజరగుట జరిగి ంది. ఈ శిబిరంలో పిల్లలతో పుస్తక పఠనం, ఆంగ్ల భాషా స్టోరీస్ చెప్పటం, ఆంగ్ల పదాలు స్పెల్లింగ్స్ చెప్పించడం జరిగింది. గణితం నందు పిల్లలకు మ్యాథ్స్ ఫజిల్స్ నేర్పించటం జరిగిం ది. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లో గ్రామర్ నేర్పించటం, ఆంగ్ల భాష స్టోరీస్ చెప్పటం జరిగింది.ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు స్పేర్ టైం యాక్టివిటీస్ కర్పూరం, కొబ్బరికాయతో వివిధ రకాలైన ట్రిక్స్ చేసి చూపించారు. తదుపరి టి.రవీంద్ర, శిరీష (సృష్టి ఆర్ట్స్ అకాడెమీ) వారు డ్రాయింగ్ క్లాసు నందు వివిధ రకాలైన పువ్వుల చిత్రాలు గీయటం నేర్పించారు. ఈ కార్యక్రమంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆది లక్ష్మి సందర్శించి వేసవి విజ్ఞాన శిబిరం ఎలా ఉపయోగించుకొంటు న్నారో పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా గ్రంథాల యంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, సిహెచ్.సుధాకర్ రావు, నగేష్, యస్. షిర్డీ సాయిరాం, జాలాది మోహన్, దాసరి లక్ష్మి ప్రసాద్, కవి, ఉపాధ్యాయులు గ్రంథాలయ సిబ్బందిడి. సందీప్, పి. ఇమ్మానుయేలు, యస్. అనిల్‌బాబు, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, పాఠకులు పాల్గొన్నారు.

# నాగులచెరువుకు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే ఊరుకోం





**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

కనిగిరి, మేజర్‌న్యూస్: చారిత్రక నేపథ్యం ఉన్న కనిగిరి పట్టణంలోని నాగుల చెరువుకు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకునే వారిపై చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని నాగుల చెరువు ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. నీటి ప్రవాహం రాకుండా నిలువరించే గ్రానైట్‌క్వారీలు, రియల్ ఎస్టేట్ వెంచర్ల దారుల ఆక్రమణల వల్ల నాగుల చెరువుకు జరుగుతున్న నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగుల చెరువుకు నీటి ప్రవాహాన్ని రాకుండా చుట్టుపక్కల గ్రానైట్ క్వారీలు ఇష్టారితిన గ్రానైట్ వ్యర్థాల తోపాటు మట్టిని ఎక్కడికి అక్కడ అడ్డుగా వేయడం వల్ల కొండ ఎగువ ప్రాంతం నుండి వచ్చే వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వ్యాపారాల కోసం ఆక్రమణలు చేపడుతూ ఉండడంతో నీటి ప్రవాహం నాగుల చెరువుకు వచ్చి చేరడం లేదన్నారు. కనిగిరి పట్టణంలో భూగర్భ జలాలు అడుగంటాయని, పెద్ద చెరువుతో పాటు కనిగిరి నాగుల చెరువుకు వర్షాలు వచ్చినప్పుడు నీరు వచ్చి చేరితేనే భూగర్భ జలమట్టం పెరిగి అందరికీ పుష్కలంగా బోర్ల ద్వారా నీరు అందే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ ఆక్రమణల ద్వారా చెరువులకు నీరు చేరడం లేదన్నారు. ఈ విషయాన్ని సాక్ష్యాలతో సహా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి నాగుల చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగింపజేసి, చెరువుకు నీరు వచ్చి చేరే విధంగా చర్యలు తీసుకోవడమే తమ ధ్యేయమన్నారు.

కార్యక్రమంలో వైసిపి నాయకులు పెన్నా ఏడుకొండలు, పసుపులేటి అరుణోదర్, చిన్నికి కొండలు, షేక్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్రెళ్లలో వైభవంగా అంకాలమ్మతల్లి తిరునాళ్ల



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మార్రెళ్ల గ్రామం లోని శ్రీ అంకాలమ్మ తిరునాళ్ల మహోత్సవంను భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. 61వ తిరునాళ్ల మహోత్సవంను భక్తులు నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వాహకులు విద్యుత్ ప్రభాలను ఏర్పాటు చేసేవారు. ఎన్నికల నిబంధనలతో ఈ సంవత్సరం విద్యుత్తు ప్రభలను ఏర్పాటు చేయలేదు. ఉద్యమం నుండే భక్తులు పొంగళ్ళు పెట్టి నైవేద్యం చెల్లించారు. అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా దేవాలయం, పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలకరించారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చు కున్నారు.

# ఈనెల 25నుండి డిజి పేటలో కోదండరామస్వామి వార్షిక ఉత్సవాలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని దర్శిగుంటపేట గ్రామంలోని శ్రీకోదండ రామ స్వామి దేవస్థానం వార్షిక కల్యాణోత్సవాలు ఈనెల 25వతేది శనివారం నుండి 27వతేది సోమవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ పెద్దలు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా శని వారం ఉదయం గోపూజా కార్యక్రమం కలశ స్థాపన అంకురార్పణ పూజలు నిర్వహించను న్నట్లు అదేవిధంగా రెండవరోజు ఆదివారం ఉదయం అర్చకులు రామ్మూర్తిశర్మ ఆధ్వర్యంలో ఉభయదాతలు కమిటీ పెద్దలు గ్రామస్థులచే సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించి అనంతరం హారతులు నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించను న్నట్లు సాయంత్రం అత్యంత వైభవంగా గ్రామోత్సవం మూడవరోజు సోమవారం వసంతోత్సవం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రతిరోజూ అన్నదాన కార్యక్ర మం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కోదండరామస్వామి కళ్యాణమహోత్సవాలు విజయవంతం చేయా లని దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఆవరణను పూలమాలలు, అరటి మొక్కలు, మామిడితోరణాలతో అలంకరణ చేశారు.

# ఘనంగా శ్రీ విజయ గణపతి స్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ విజయ గణపతి స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉభయ దాతలు రావిక్రింది పవన్ కుమార్, పి.రామారావు, సంకా ప్రసన్న వారి దంపతులతో ఉదయం గణపతి పూజ పాతకాల పూజ పుణ్యాహవాచనం ప్రధమ కలిసా వీరాభిషేకం పలు అభిషేకాలుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అత్యంత ఘోరంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 2000 భక్తులు పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు

**- కార్డెన్ అండ్ సెర్చ్‌లో సిఐ ప్రసాద్ -**



కొమరోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ ముగిసి ఫలితాలు వెలువడి ఎన్నికల కోడ్ ఉన్నంతవరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ డి.ప్రసాద్ గురువారం నాడు మండలంలోని అల్లినగరం గ్రామంలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు, రాచర్ల ఎస్సై హరిబాబు మరియు సిబ్బంది సహాయంతో అల్లినగరం గ్రామపంచాయతీలోని గ్రామాలు అన్నిటిని జల్లెడ పట్టి ఆయా గ్రామాలలోని అనుమతుల్లేని, సరైన ధ్రువపత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకొని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ డి ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఎన్నికల ఫలితాలు ఇంకా వెలువడనందున గ్రామాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే అల్లరి మూకలను అదుపులోకి తీసుకోవడానికి, ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు తీసుకోకుండా ఉండేదానికి ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి, వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, అలాగే పోలీస్ అధికారుల హెచ్చరికలను లెక్కచేయకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. కావున మండలంలోని రాజకీయ నాయకులు ప్రతినిధులు ప్రజలు ఎన్నికల ఫలితాలు ఏ విధంగా వచ్చినప్పటికీ శాంతియుతంగా నడుచుకొని గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పే దానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవకు తొలి ప్రాధాన్యత

**నారాయణస్వామి కళ్యాణంలో గొట్టిపాటి లక్ష్మి**





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సమాజంలోని వ్యక్తులు ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, జన్మ భూమికి తోటి వారికి ఎంత సేవ చేశామన్నాదే ముఖ్యమని యువతరం, నవతరం అదే బాటలో నడవాలని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. మండలంలోని తూర్పు కంభంపాడు గ్రామంలో గురువారం శ్రీ మిట్టపాలెం నారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవంను భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని పూజలు నిర్వహించారు. ఎంత సంపాదించమన్నదీ ముఖ్యం కాదని తాము సంపాదించిన దాంట్లో ఎంతతో ప్రజలకు సేవ చేశామాన్నదే ముఖ్యం అన్నారు. గ్రామానికి చెందిన ఉన్నం సుబ్బారావు, సీత రావమ్మాల పేరుతో వారి తనయులు నరసింహ రావు, రామాంజనేయులు ఉన్నం సోదరులు ఉన్నం చార్టిబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ప్రజలకు సేవ చేయటం అభినందనీయమన్నారు. ఉన్నం సోదరులు గ్రామంలోని జన్మించి, ప్రాథమిక విద్యాను గ్రామంలోనే చదివి వివిధ ప్రాంతాలలో విద్యభ్యాసం చేసి వి.ఎన్. ఆర్ సంస్థను ఏర్పాటు చేసి ప్రతోక్ష్యం, పరోక్షంగా ఉద్యోగాలు ఇచ్చారాని గొట్టిపాటి అన్నారు. గత 24 సంవత్సరాలు నుండి ఉన్నం చార్టిబుల్ ఏర్పాటు చేసారని అన్నారు. రాష్ట్రం, జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తుంచి 30,000 వేల కంటి వైద్య శిబిరాలను ఎర్పాటు చేసి 10,000 మందికి పైగా కంటికి శాస్త్ర చికిత్స నిర్వహించారని అన్నారు. అంతే కాకుండ పలు పాఠశాలలు దేవాలయం, ఆసుపత్రి ల నిర్మానికి విరాళం ను ఉన్నం చార్టిబుల్ ట్రస్ట్ అందచేశారని అన్నారు. అంతే కాకుండా తమ గ్రామంలో తమకి గల 13.21 ఎకరాలు సాగు భూమిని వివిధ దేవాలయలకు అందచేయటం అభినందనీయమని అన్నారు. సుమారు కోటి రూపాయలు పై నే విలువ గల 13 ఎకరాల పొలంను దేవాలయంకు ఇవ్వటం ఉన్నం చార్టిబుల్ ట్రస్ట్ సేవకు నిదర్శనం అన్నారు.

రాములు వారి గుడికి 6.50 ఎకరాలు, నారాయణ స్వామి దేవాలయంనకు 3.75, సాయిబాబా గుడికి 1.35, పోలేరమ్మ దేవాలయం నకు 1.51 ఎకరాలను అందచేశారు. కార్యక్రమం నకు ముందుగా నారాయణ స్వామి, కోదండ రామ స్వామి దేవాలయంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పూజలు నిర్వహించారు. అనంతరం ఉన్నం చార్టిబుల్ ట్రస్ట్ నేతలు ఉన్నం నరసింహరావు, రామాంజనేయులను గ్రామస్థులు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఘనంగా సన్మానించారు. నారాయణ స్వామి కళ్యాణం సందర్భంగా కోలాటం ప్రదర్శనను మహిళలు నిర్వహించారు.

## 4న రాక్షస పాలన అంతం

**- కోటపాటి జనార్దన్ రావును సన్మానించిన పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ నేతలు**



పామూరు, మేజర్‌న్యూస్: జూన్ 4న రాష్ట్రంలో నెలకొన్న రాక్షస పాలన అంతం కానున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూతలపట్టు నియోజకవర్గ పరిశీలకులు కోటపాటి జనార్ధన రావు అన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి గెలుపు కోసం కృషి చేసిన కోటపాటి జనార్దన్ రావును గురువారం పూతల పట్టులో నియోజకవర్గ టిడిపి నేతలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కోటపాటి జనార్దన్ రావు మాట్లాడుతూ రాక్షస పాలనను బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు ఈనెల 13న తమ ఓటుతో తీర్పు చెప్పారని 4న వైసీపీ అంతం అవుతుందన్నారు. పూతలపట్టు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్, ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు చాలా కష్టపడ్డారన్నారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ముగిసే వరకు ఏజెంట్లు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గంలోని టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఎంవిరాజుపాలెంలో నరేంద్రవర్మ పుట్టినరోజు వేడుకలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ఆధ్వర్యంలో ఎం వి రాజుపాలెంలో ఉమ్మ డి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి నరేంద్ర వర్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**రొడ్డుపైనా చెత్త వేస్తే పెనాల్టీ తప్పదు**



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ కే చంద్రశేఖర్ రెడ్డి కోరారు. గురువారం నగర పంచాయతీ పరిధిలో ఆయన తిరిగి వ్యాపారులకు,నివాస గృహయజ మాలకు అవగాహన కల్పించారు.పెద్ద బస్టాండ్ సెంటర్ నుంచి చిన్న బస్టాండ్ సెంటర్ వరకు వివిధ వ్యాపారసమాదాయాల యజమానులకు అవగాహన కల్పించారు.కాలువలో,రొడ్లపైనా చెత్త వేయవద్దని పొదిలిని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కొరారు.సిబ్బంది చెప్పిన పదేపదే రొడ్లపైన చెత్త వేస్తే అపరాధ రుసుం వసూలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు,సచివాలయ సిబ్బంది, మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణం





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వాళ్ళ దేవస్థానం వద్ద పసుపు కుంకు మ బళ్ళు కార్యక్రమం, శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహి ంచడం జరిగింది. ఉదయం 6 గంటలకు పసుపు కుంకుమ బండ్ల కార్యక్రమం నిర్వహించగా, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణమును ఉదయం 10.59 గంటలకు దంపతులు పృథ్వీ చెంచు సుబ్బారావు ధర్మపత్ని నాగవేణి పీటలపై కూర్చొని జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ సతీమణి సుజాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తిరుపతమ్మ తల్లికి గోపయ్య స్వామికి పట్టు వస్త్రములు బహుకరించడం జరిగినది. ముందుగా పుట్టింటి వారు అమ్మవారి దేవస్థానంలో అభిషేక కార్యక్రమంలో పాల్గొని తదుపరి ఊరేగింపుగా పెండ్లి కార్యక్రమం సహకరిస్తున్న దాతలు పృద్వి వారింటికి ఊరేగింపుగా వెళ్లి వారిని దేవస్థానమునకు తీసుకుని వచ్చి చంద్ర శేఖర శాస్త్రి ఆశీర్వచనాలతో కళ్యాణము అత్యంత ఘనంగా జరిగినది. కళ్యాణం తర్వాత సుమారు 1800 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం ఆలయ కమిటీ వారు, దాతలు సహకారముతో జరి గినది. సాయంకాల సమయంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం పుట్టింటి వారైనా బులసల సాంబశివరావు, రామలింగం, లక్ష్మీప్రసాదరావు వారి కుటుంబ సభ్యులతో మేళ తాళాలతో బాజా భజంత్రీలతో జరిగినది. ఆలయ ప్రాంగణంలో భక్తులకు వినోదం కొరకు రామన్నపేట శ్రీ విఘ్నేశ్వర, కనక నాగవరపమ్మ కోలాట సమాజం వారి మహిళలచే కోలాట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, బండ్ల బాబు, గుమ్మడి సుశీల, మాజీ ఎంపీటీసీ మెంబర్స్ పేరిసెట్ల పద్మజ, పిచ్చుక సునీత, సజ్జ రాజ్యలక్ష్మి ఆలయ కమిటీ మెంబర్స్ బండ్ల సురేంద్రబాబు, బండ్ల ఉమామహేశ్వ రరావు, దేవన కిషోర్, బునసల సురేష్, బట్ట సురేంద్ర కర్ణ కుమార్ స్వామి, ఉమ్మడి భద్రయ్య, బునసుల సోమశేఖర రావు, ములసల వెంకటేశ్వర్లు, మాచర్ల బాల బ్రహ్మం, బులసల లవ్ కుమార్, ఎల్లమందేశ్వరరావు, తులసి బాబు బులసల రామలక్ష్మి మండల విజయ పర్వత రెడ్డి రేణుక మాధవి, ప్రసన్నలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

# అన్నదాతలకు సన్మానం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా మహావీర కన్నమ దాసు అన్నదాన సత్రంలో అన్నసంతర్పణకు సహకరించిన పంతగాని పిచ్చయ్య బ్రదర్స్‌ను మహా వీర కన్నమదాసు అన్నదాన సత్ర కమిటీ సభ్యులు పూలమాలలు వేసి దృశ్యాలతో సన్మానించడం జరిగింది. హనుమంతునిపాడు మండలం సీతారాంపురం తుర్కపల్లి గ్రామం వాస్తవ్యులు కీ.శే.పంతగాని కోనయ్య జ్ఞాపకార్థం పంతగాని లింగమ్మ, వారి కుమారులు పంతగాని పెద్ద పిచ్చయ్య సింగపూర్, పంతగాని చిన్న పిచ్చయ్య ఢిల్లీ వాస్తవ్యులు అన్నదానం చేసి ఉన్నారు. వారిని వారి కుటుంబాన్ని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు ఎల్లవేళలా కాపాడాలని కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటపాటి శేషయ్య కొటికల కొండయ్య, దమ్ము కొండయ్య, పెరుమాళ్ల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య కొటికల బాల బాదుర్ల, దమ్ము చెన్నయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కందులపురంలో కార్డెన్ సెర్చ్



కంభం, మేజర్‌న్యూస్: మండలంలో కం దుల పురం గ్రామపంచాయతీలో సిఐ రామకోటయ్య ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 13 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సం దర్భంగా సిఐ మాట్లాడుతూ ఎలక్షన్ కౌం టింగ్ దగ్గర పడుతున్నా తరుణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు ఈ కార్డేన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం ఎస్సై పులి రాజేష్, అర్ధవీడు ఎస్సై అనిత, మూడు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ సందర్భంగా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు



పొదిలి ,మేజర్ న్యూస్ జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని సిఐ మల్లికార్జున రావు అన్నారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా సర్కిల్ పరిధిలోని పొదిలి,కొనకనమెట్ల,తర్లుపాడు మండలాల్లో ఆంక్షలు విధించడం జరిగిందన్నారు.గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని అలా కాకుండా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు . గ్రామాల్లో ఫలితాల సందర్భంగా ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలకు పర్మిషన్ లేవని అలా కాదని ఎవరైనా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ ఐ జి కోటయ్య పాల్గొన్నారు.

# పెదరాజుపాలెంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయితీలో గురువారం పామూ రు సిఐ రామనాయక్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపం చాయతీ పరిధిలో అనుమానంగా ఉన్న వాహనా లకు సంబంధించి ధ్రువపత్రాలు పరిశీలించి ఆధారాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలో కవాతు నిర్వహి ంచిన అనంత రం గ్రామస్థులతో సిఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నట్లు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అదేవిధంగా గ్రామాలలో ప్రజలను ఇబ్బందులకు గురు చేస్తూ రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారదని వివాదాలకు తావులేకుండా ఘర్షణ వాతావరణం లేకుండా రాజకీయ నాయకులు ప్రజలు ప్రశాంతంగా ఉండి శాంతి భద్రతలకు సహకరించాలని ఎవరైనా అల్లర్లు సృష్టించి చట్టాలను అతిక్రమిస్తే తీవ్రపరిణామాలు ఎదుర్కోక తప్పదని అదేవిధంగా అనుమతి లేకుండా సభలు సమావేశాలు నిర్వహించరాదని ఎన్నికల కౌంటింగ్ వరకు ఎన్నికల నిబంధనలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ రామనాయక్, సిఎస్ పురం, పామూరు, వెలిగండ్ల యస్ఐలు ప్రేమ్ కుమార్, సైదుబాబు, శివ, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భూదాల గురవయ్య, చింతగుంట సాల్మన్, కిషోర్లకు తీవ్ర గాయాలయ్యాయి. కొనకనమిట్ల మండలం బోడపాడు, చింతగుంట్ల గ్రామాలకు చెందిన ముగ్గురు బంధువులైన వారు ద్విచక్ర వాహనం పై కనిగిరి వెల్తూ మార్గమధ్యంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలో మోటార్ సైకిల్ ను రోడ్డు పక్కన ఆపి ఉన్నారు. కనిగిరి వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి ఢీకొంది.ఈ ప్రమాదంలో ముగ్గురికి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ వా హన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చి కిత్స చేసి పొదిలి వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు చేర్పించినట్లు బంధువులు తెలిపారు.

## వర్మ జన్మదిన వేడుకలు నిర్వహించిన కంకటపాలెం తెలుగు యువత



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పుట్టినరోజు సందర్భంగా బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో తెలుగు యువత మల్లీ బోయిన గోపి యాదవ్, మద్దిరాల వందనం ఆధ్వర్యంలో వర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం నరేంద్ర వర్మ రాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మద్దిరాల వందనం, మల్లిబోయిన గోపీ యాదవ్, రావి పూడి నాగమల్లేశ్వరరావు, చుక్క పరమేశ్వరరావు తెలుగు దేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురవయ్యకు టీడీపీ నాయకులు ఘన నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్ పురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఈర్ల గురవయ్య మొన్న రాత్రి అనగా మంగళవారం నాడు నిద్రిస్తున్న సమయంలో ప్రమాదవ శాత్తు మిద్దె మీద నుండి క్రింద పడి హాస్పిటల్‌కి తీసుకొని పోయే క్రమంలో చనిపోయారు. స్థానిక టీడీపీ నాయకులు సమాచారం ఇవ్వడం తో ఇవాళ వారి స్వగ్రామం హుస్సేన్ పురం వెళ్లి గురవయ్య పార్ధివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఉగ్ర, మండల పార్టీ నాయకులు అండగా ఉంటామని తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు తమ్మినేని పెద్దిరెడ్డి, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట ఉన్న దివ్యాంగుల విద్యార్థుల సర్వే



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: బడి బయట ఉన్న దివ్యాంగుల విద్యార్థుల సర్వే కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి ఎం.నాగేంద్ర వర్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. జరుగుమల్లిలో స్పెషల్ పాఠశాల ఆవరణలో ఓ విద్యార్థిని గుర్తించి ఈ విద్యార్థి దివ్యంగా విద్యార్థులుగా గుర్తించినట్టు నిర్ధారించారు. అయితే చూస్తాం ఈ విద్యార్థి బడి బయట ఉన్నట్టు నిర్ధారణ జరిగినట్టు ఎంఈఓ తెలిపారు కావలసిన పారాలను తయారు చేసి ఆ విద్యార్థిని పాఠశాలకు నమోదు చేసుకోవడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. అదే మాదిరిగా మండలంలో ఇంకా ఏ గ్రామాల్లో అయినా దివ్యాంగ విద్యార్థులకు బడి బయట ఉంటే సమాచారం అందించాలని వారిని మన జరుగమల్లిలో ఉన్న విద్యా వల్ల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల కేంద్రంలో ఆటపాటలతో విద్య అందిస్తున్నారని మరోసారి గుర్తు చేశారు. ఈ పాఠశాలలో చక్కని ఉపాధ్యాయులచే దివ్యాంగ విద్యార్థులకు విద్యా అందిస్తున్నట్టు ఎంఈఓ తెలిపారు. కోఆర్డినేటర్ ఎం.సంజీవరావు, డోలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# హత్య కేసులో పురోగతి... పోలీసులు అదుపులో ఆరుగురు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల లో కలకలం రేపిన నెల్లూరు వాసి నాయుడు కుప్పం ప్రశాంత్ నీ దారుణంగా హత్య చేసిన ఆరుగురు నిందితులను డి.ఎస్.పి సిహెచ్ మురళీకృష్ణ నేతృత్వంలో పట్టణ సీఐ ఉప్పు శ్రీనివాసులు అరెస్ట్ చేశారు. మృతుని అక్క నిధిగుంట ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి పురోగతి సాధించారు బాపట్ల పట్టణ సీఐ ఉప్పు శ్రీనివాసులు. హత్యకు సంబంధించి పోలీసులు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల పట్టణం పాత బస్టాండ్ సెంటర్ ఎస్బిఐ ఏటిఎం ఎదురు15.05.2024 రాత్రి 10:30 కు ఆదిపరెడ్డి కృష్ణ వయస్సు 37 కులము రెడ్డి, రేనుమడుగు లక్ష్మయ్య 30 కులము రజక, ద్వారకచర్ల లక్ష్మణ్ 23 కులము రెడ్డి, పంగా రోహిత్ 22 కులము కమ్మ, బెల్లంకొండ అంకయ్య 32 కులము వడ్డెర, కొమరిక ఈశ్వర్ 21 కులము మాదిగ, వీరందరూ కలిసి పథకం ప్రకారం ప్రశాంతును హత్య చేశారని అన్నారు.ఈ కేసు నందు మొదటి ముద్దాయి అయిన ఆదిపరెడ్డి క్రిష్ణ ఏ క్రిష్ణ రెడ్డి కి మరియు మృతుడు ప్రశాంత్ ఒకరినొకరు గత కొంతకాలము నుండి చంపుకోవాలని చూస్తునట్లు మొదటి ముద్దాయి అయిన ఆదిపరెడ్డి క్రిష్ణ ఏ క్రిష్ణ రెడ్డి రెండవ అన్న కుమారుడు అయిన మహిదర్ ఏమహిదర్ రెడ్డి ని ది.18/19.10.2023 వ తేదీన జరిగిన తన స్నేహితుడు యొక్క పుట్టిన రోజు పార్టీ కి వెళ్ళగా ఆ యొక్క పార్టీ కి ఈ కేసు నందు మృతుడు అయిన ప్రశాంత్ ఏ మారి మరియు తన పిన్ని కొడుకు అయిన రామ్ చరణ్ కూడా వెళ్ళగా సదరు పార్టీ లో ముందుగా మహిదర్ కు రామ్ చరణ్ కు గొడవ జరిగి మహిదర్ రామ్ చరణ్ ను కొట్టగా ఆ సమయము లో మృతుడు అయిన ప్రశాంత్ ఏ మారి కోపముతో తన వద్ద ఉన్న కత్తి తో మహిదర్ ను హత్య చేసినట్లు అందుకు గాను నెల్లూరు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు కాగా ఆ యొక్క కేసులో మృతుడు అయిన ప్రశాంత్ ఏ మారి మరియు మృతుడు పిన్ని కొడుకు రామ్ చరణ్ లు జైలుకు వెళ్ళి ఈ సంవత్సరము జనవరి నెలలో బెయిల్ పై బయటకు వచ్చినప్పటినుండి మృతుడు ని చంపుటకు ప్రయత్నము చేస్తునట్లు ఈ క్రమము లో మొదటి ముద్దాయి అయిన ఆదిపరెడ్డి క్రిష్ణ ఏ క్రిష్ణ రెడ్డి మరియు మహిదర్ ప్రాణ స్నేహితుడు అయిన రెండవ ముద్దాయి రేనుమడుగు లక్ష్మయ్య తన స్నేహితులు అయిన లక్ష్మణ్,అంకయ్య, రోహిత్ అను వారు కలిసి ప్రశాంత్ ఏ మారి ని చంపుటకు ప్రశాంత్ యొక్క కదలికలు ఈ కేసు నందు 6 వ ముద్దాయి అయిన ఈశ్వర్ చేత తెలుసుకొంటునట్లు ది.14.05.2024 వ తేదీన మృతుడు అయిన ప్రశాంత్ బాపట్ల లలో ఉంటున్న వాళ్ళ నాన్న జైపాల్ దగ్గర కి వచ్చి బాపట్ల ఉన్నట్లు రెండవ ముద్దాయి రేనుమడుగు లక్ష్మయ్య మరియు నాల్గవ ముద్దాయి అయిన రోహిత్ లు ఇద్దరు కలిసి ది.15.05.2024 వ తేదీన నెల్లూరు పట్టణము లోని ఈశ్వర్ తో కలిసి మృతుడు అయిన ప్రశాంత్ బాపట్ల లో ఉన్న విషయమును తెలుసుకొని, రోహిత్ మూడవ ముద్దాయి అయిన లక్ష్మణ్ కు ఫోన్ చేయగా, లక్ష్మణ్ సదరు విషయములను మొదటి ముద్దాయి అయిన కృష్ణ రెడ్డి కి చెప్పి,అప్పుడు క్రిష్ణ రెడ్డి తనకు తెలిసిన అంకయ్య కు చెప్పి అందరూ కలిసి కావలి టోల్ ప్లాజా వద్దకు వచ్చి,రోహిత్ తనకు తెలిసిన వాళ్ళ దగ్గర ఏపీ39 ఆర్ యు 5212 నెంబర్ కలిగిన కారు మాట్లాడగా అందరూ కలసి సుమారు రాత్రి 10.00 గంటల సమయము లో పాత బస్ స్టాండ్ వద్ద గల ఎస్బిఐ ఎటిఎం వద్దకు వచ్చి 6 వ ముద్దాయి అయిన ఈశ్వర్ తో ప్రశాంత్ కు ఫోన్ చేయించి, ప్రశాంత్ ఎస్బిఐ ఎటిఎం వద్దకు రాగా పై తెలిపిన ముద్దాయిలు తన తో తెచ్చుకొన్న కత్తులతో హత్య చేసి మరలా అదే కారు లో పారిపోయినట్లు దర్యాప్తులో వెల్లడించారని తెలిపారు. హత్యకు ఉపయోగించిన కారును కత్తులను స్వాధీనం చేసుకున్నారు పట్టణ పోలీసులు.

## అల్లాబక్షి కి అక్షర నివాళి



- కిక్కిరిసిన బాపట్ల సీనియర్ జర్నలిస్టు అల్లాబక్షి కన్నుమూత..
- కిక్కిరిసిన నాలుగు దశాబ్దాల పాటు వివిధ పత్రికల్లో పనిచేసిన అల్లా బక్షి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనాడు జర్నలిస్టుగా సుపరిచితుడైన బాపట్ల కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అల్లా బక్షి కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా రాణించారు అల్లా బక్షి. ఆయన మృతి పట్ల పలువురు సంతా పాన్ని వ్యక్తం చేశారు. రచయితగా, రంగస్థల కళాకారుడిగా పాత్రికేయుడుగా సుధీర్ఘ కాలం పాటు సేవలందించారు. ఆనంద్ బక్షి కలం పేరుతో అనేక రచనలు చేశారు.

**అల్లా బక్షి. ఆకాశవాణిలో ఆయన అందించిన రచనలు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి.:** ఈనాడు దినపత్రికలో విలేకరిగా పని చేశారు. 1979 లో యువ కళా భారతి సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ద్వారా అనేక రేడియో నాటికలు, రంగస్థల నాటికలు రచించారు. 1991లో భావపురి రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా పలు కార్యక్రమాల నిర్వహణలో పాలుపంచుకున్నారు.1980 సం. లో సంఘర్షణ అనే రంగస్థల సాంఘిక నాటికను రచించి ప్రదర్శించారు. ఇది ఉత్తమ జాతీయ నాటికగా ఎంపికై 16 భారతీయ భాషల్లో అనువదించబడి సరిక్రొత్త ఒరవడిని సృష్టించింది. నాటక రంగంలో తీరం చేరని కెరటా లు, చైర్మన్ చంద్రయ్య, వెలుగు నీడలు, జీవన పోరాటం, కార్మికులారా ఏకం కండి నాటికలు రచించారు. ఇవి పలు నాటక పరిషత్తుల్లో ప్రదర్శించబడి అనేక బహుమతులను కైవసం చేసుకున్నాయి. 1981 నుంచి 1986 వరకు ప్రజాశక్తి దినపత్రిక లోను, 1986 నుండి 2005 వరకు ఈనాడు, ఈ టీవీ-2 ఛానెల్ లో విలేకరిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. మా కేబుల్, ఎన్.టి.వి. చానెళ్లలో రిపోర్టర్ గా పని చేశారు. వార్తా రచనలో ఈయనది భిన్నమైన శైలి. వార్తను సేకరించడమే కాకుండా, విశ్లేషించి వార్తలను అందించడంలో పేరుపొందారు. శరవేగంగా పరుగులు తీస్తున్న జర్నలిజంలో సరికొత్త భావాలను అద్దం పట్టే విధంగా పాత్రికేయ రంగాన విశేషమైన పేరు ప్రఖ్యాతలు గడించారు. బాపట్ల సాహిత్య రంగ అభివృద్ధికి చిరస్మరణీయమైన సేవలందించిన ఆనంద్ బక్షి ఈనాటికీ జర్నలిజం వృత్తిలోనే కొనసాగుతూ కన్నుమూశారు. అల్లాబక్షి మృతి పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డి ఈ ఓ ఎంపిక పరీక్షలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఈనెల 25వ తేదీన బాపట్లలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు బుధ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో 200 మంది అభ్యర్థులు ఏపీపీఎస్సీ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. వీరి కోసం సెయింట్ ఆన్స ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉ. 9 నుంచి 11:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 7:30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. ఉదయం 8:30 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే జిల్లాలోని అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు.

# బుద్ధుని మార్గంలో నవబుద్ధుడైన డా: బి.ఆర్.అంబేద్కర్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రేపల్లె ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందాలంటే భట్టిప్రోలు బౌద్ధ స్తూపమును అభివృద్ధి చేయాలని ఆది ఆంధ్ర నవబుద్ధిష్టి సొసైటీ అధ్యక్షులు దోవా రమేష్ రాంజీఅన్నారు.మానవాళి జీవన విధానానికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం తో కూడినటువంటి విధానమే శరణ్యమని ప్రబోధించినటువంటి బుద్ధుని మార్గమును ఎంచుకొని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కులాలు,మతాలు ప్రాంతాలు వారీగా విడిపోయి ఉన్నటువంటి భారత సమూహాన్ని భిన్నత్వంలో ఏకత్వం లో ఒక గాటిన కట్టివేసి భారతావనికి బాబాసాహెబ్ అంబేద్కర్ నవ బుద్ధుడయ్యాడని ఆదిఆంధ్ర నవ బుద్ధిష్టు సొసైటీ అధ్యక్షుడు న్యాయవాది దోవా రమేష్ రాంజీ కొనియాడారు. బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని గురువారం భట్టిప్రోలు మండలం కోళ్లపాలెం గ్రామంలో బుద్ధుని విగ్రహం వద్ద బుద్ధ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ రేపల్లె ప్రాంతం పర్యాటక కేంద్రముగా అభివృద్ధి చెందాలంటే పురాతన బౌద్ధ క్షేత్రమైనటువంటి భట్టిప్రోలు బౌద్ధ స్తూపము ప్రభుత్వం అభివృద్ధి చేయవలసినటువంటి అవసరం ఉందన్నారు.10 సంవత్సరా ల క్రితమే 40 అడుగుల బుద్ధ విగ్రహం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినప్పటికీ పాలక ప్రభుత్వాలు శ్రద్ధ చూపక పోవడం వలన విగ్రహము నిర్మాణానికి నోచుకోక పోవడం శోచనీయమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ఆదింద్ర నవబుద్ధి సొసైటీ తరపున బౌద్ధమును వ్యాప్తి చెందించి కృష్ణానది పరివాహక ప్రదేశంలో బౌద్ధ ఆరామమును నిర్మించడానికి సొసైటీ కృషి చేస్తుందన్నారు.ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గొర్రెముచ్చు శాంత కుమార్,గుంటి సురేష్ కుమార్ లు మాట్లాడుతూ తెనాలి డెల్టా ప్రాంతం లో అంబేద్కరిజం,బుద్ధిజం కోసం గోవతోటి లాజరస్ గుడిమోటి దయారత్నం ల పాత్ర మరపురానిద న్నారు.తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అనమాల బ్రహ్మేశ్వర రావు,కూరపాటి కిషోర్ నవ బుద్ధిష్టు సొసైటీ సభ్యులు పంతగాని నాగేశ్వరరావు,కర్ర బాబురావు,పోతారలంక శివ, వెంకటేశ్వరరావు,మరియు అంబేద్కర్ యూత్ నాయకులు జక్కాల భాను,దోవా రఘు,గాడిల్లి బాబ్జి,నీలా వాసు బాబు,మేరుగ కిరణ్ కుమార్,కోలాట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.






# కౌంటింగ్ ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

**ఈవిఎం గోదాము, రైజ్‌లో స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్ గురువారం స్థానిక మామిడి పాలెంలోని ఈ.వి.ఎం. గోదాములను సందర్శించారు. నెలవారీ తనిఖీలలో భాగంగా ఆయన వీటిని సందర్శించి గోదాము షట్టర్లకు వేసిన తాళాలు, వాటి సీలును పరిశీలించారు. గోదాములకు కల్పిస్తున్న భద్రత, సి.సి.టీవీల నిఘా, వీటికి సంబంధించి నిర్వహిస్తున్న రిజిష్టర్లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

**రైజ్ కాలేజీ సందర్శన...**

అనంతరం ఒంగోలు నగర శివారులోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని కలెక్టర్ సందర్శించారు. ఈ.వీ.ఎం.లను ఇక్కడ భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ ప్రాంగణంలోనే ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ కేంద్రాలకు చేస్తున్న ఏర్పాట్లను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

# 25న డిప్యూటి ఎడ్యుకేషన్ ఆఫీసర్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 25వ తేదీన ప్రకాశం జిల్లాలో జరుగు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ వారి ప్రభుత్వ విద్యా నియామకానికి సంబందించిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పరీక్ష సమయము ఉ 9 నుండి 11.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ఎన్నిక చేయబడిన 5 కేంద్రల్లో అనగా నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చి సోషల్ యాక్షన్ ఇండియా, మంగమూరు జంక్షన్, ఒంగోలు, క్విస్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ, వెంగముక్కపాలెం, ఒంగోలు, పేస్ ఇన్సిట్యూట్ టెక్నాలజీ, సైన్సెస్, వల్లూరు, టంగుటూరు మండలం, కృష్ణ చైతన్య ఇన్సిట్యూట్ అఫ్ టెక్నాలజీ, సైన్సెస్, దేవరాజు గట్టు పోస్ట్, పెద్దారవీడు మండల డా. శామ్యూల్ జార్జ్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జార్జ్ టౌన్, దరిమడుగు, మార్కాపురం మండలం నందు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరైయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 గంట నుండి 8.15 గంట వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తామన్నారు. ఆపై ఆలస్యంగా వచ్చిన వారిని గ్రేస్ పీరియడ్‌లో ఉ 8.30 గంటలల వరకు అనుమతిస్తామని తెలియజేశారు.

# బాల సదన్, శిశు గృహను పద్మావతి ఆకస్మిక తనిఖీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని బాల సదన్, శిశు గృహను గురువాంరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బి. పద్మావతి ఆకస్మిక తనఖీ చేశారు. బాలలు ఆశ్రయంలో పొందుతున్న బాలికలకు వారికి కల్పిస్తున్న వసతుల గురించి వారితో స్వయంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. జువెనల్ జస్టిస్ ఆక్ట్ ప్రకారంగా బాలసదానంలో మినిమం స్టాండర్డ్స్ ప్రకారం అమలు చేస్తున్న విధివిధానాలు బాలసదనంలో నిర్వహించవలసిన రిజిస్టర్లులను తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇతర జిల్లాకు చెందిన బాలికల తల్లి తండ్రులను గుర్తించి వారికి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తదుపరి శిశు గృహాలు సందర్శించి ఆరు సంవత్సరాల్లోపు శిశువులకు అందుతున్న న్యూట్రిషన్, హెల్త్ కండిషన్స్ వారి సంబదించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దత్తత ప్రక్రియకు అర్హత ఉన్న వారిని త్వరిత గతిన దత్తత ప్రక్రియ చేపట్టాలని ఆదేశించి ఉన్నారు. బాలసదనం, శిశు గృహ సందర్శించిన అనంతరం అందిస్తున్న సేవలు సంతృప్తిగా కరంగా ఉన్నాయని అభిప్రాయం వ్యక్తపరిచారు. ఆమెతో పాటు బాలల సంక్షేమ కమిటీ సభ్యులు నీలిమ వంశీలత, అర్బన్ సిడిపిఓ ఫణిరాజు కుమారి, కే శేఖర్ బాబు, బాలల సంరక్షణ అధికారి ఇన్స్టిట్యూషనల్ కేర్, బాలసదనం సూపరిండెంట్ జీవిత, శిశు గృహ మేనేజర్ రాఫా హేరియట్, శ్రీ బాల రత్న ప్రసాద్, ఎల్‌సీపివో అర్బన్ సూపర్వైజర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఏపీ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ పరీక్షలు 23వ తేదీ గురువారంతో విజయవంతంగా ముగిశాయని ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మీడియాతో ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జేఎన్టీయూ కాకినాడ వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ 2024 ఈ నెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించినట్లు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు హాజరై పరీక్షలను ఏ ఒత్తిడి లేకుండా వ్రాయుటకు కాలేజీ యాజమాన్యం అన్ని విధాలుగా సహకరించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కే.జగదీష్ బాబు తెలియజేశారు. గురువారం చివరి రోజున 250 మందికి గాను 244 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు.

# వైభవంగా శ్రీ అన్నమయ్య 616వ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్య 616వ జయంతి వేడుకలు స్థానిక సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలో కొలువై ఉన్న శ్రీ అన్నమయ్య విగ్రహం వద్ద వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఐ. మురళీ కృష్ణ మాట్లాడుతూ కలియుగ దైవమైన వెంకటేశ్వరునిపై రచించిన సంకీర్తనల ద్వారా ప్రజల నైతిక భావాల పెంపునకు తెలుగు భాషాభివృద్ధికి సామాజిక దార్శనికతకు నిలువుటద్దంగా నిలిచాయి అని పేర్కొన్నారు. ప్రరసం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు ఆధ్యాత్మిక రంగాన్ని సుసంపన్నం చేశాయని తెలిపారు. ఆధ్యాత్మిక రంగాన అన్నమయ్య ఎవరెస్ట్ శిఖరం అన్నారు. సమితి ఉపాధ్యక్షురాలు కె.త్రిపుర సుందరి మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు ప్రచారానికి త్వరలో ఉచిత సంకీర్తన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు సుధాకర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక విశేష పూజలు సామూహిక సంకీర్తన గళార్చన ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి మందిర నిర్వాహకులు అలహరి చెంచలరావు, జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు ట్రాక్ స్టార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మా మూర్తి, ఎర్రన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్, ప్రముఖ వైద్యులు రావిపాటి ప్రసాదరావు, పి. జానకిరాం, ఓవి ప్రసాద్, ఎం. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మోహిని అలంకరణలో అమ్మవారు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఉప్పుగుండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మోహిని అమ్మవారి అలంకరణ రాత్రి 7 గంటలకు గరుడ వాహనం సేవ శ్రీమన్నారాయణ అలంకరణతో స్వామి వార్లను గ్రామ పురవీదులలో కనులు పండుగగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులుకు, పౌరులుకు కనువిందుగా ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ బోర్డు చైర్మన్ పెంటాల జ్యోతి శ్రీనివాసరావు, ఈఓ మినిశెట్టి శ్రీను, అర్చకులు శ్రీధర్ బాబు, రంగయ్య పంతులు, సిబ్బంది వేణు, సుబ్బారావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు గావించారు.

